
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
20 అక్టోబర్ 2025





# ధరణి భూతం నుంచి విముక్తి

## తెలంగాణ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములవ్వాలి

### శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్సులు అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 19(జనం సాక్షి)**

తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం శిల్పకళా వేదికలో సర్వేయర్లుగా శిక్షణ పొందిన 3,456 మందికి లైసెన్సులు అందజేసిన సందర్భంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ చరిత్రలో ప్రతి పోరాటం భూమి చుట్టూనే జరిగిందని, భూమి, భుక్తి, విముక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటాలు సాగాయని ఆయన తెలిపారు. భూమిని కన్న తల్లిగా గౌరవిస్తూ, భూ యజమానుల హక్కులను కాపాడే బాధ్యత సర్వేయర్లపై ఉందని, భూ సరిహద్దులను నిర్ణయించే కీలక పాత్రను నిజాయతీగా నిర్వహించాలని కోరారు. తప్పు చేస్తే సర్వేయర్లకే కాదు, ప్రభుత్వానికి కూడా చెడ్డపేరు వస్తుందని హెచ్చరించారు. గత ప్రభుత్వంలోని ధరణి చట్టం కొద్దిమంది దొరలకు అనుకూలంగా మారి, భూమిపై ఆధిపత్యం చెలాయించేందుకు ఉపయోగపడిందని, గత ఎన్నికల్లో ప్రజలు ఆ దొరలకు గట్టి గుణపాఠం చెప్పారని ఆయన విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి భూతం నుంచి విముక్తి కల్పించామని, ఇచ్చిన మాట ప్రకారం ప్రజల హక్కులను కాపాడామని తెలిపారు. గత పదేళ్లలో ఉద్యోగ నియామకాలపై నిర్లక్ష్యం వహించిన గత ప్రభుత్వ వైఖరిని తప్పుబట్టిన ఆయన, ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో నిరుద్యోగుల కళ్లలో ఆనందం చూస్తున్నామని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని, ఈ లక్ష్య సాధనలో సర్వేయర్ల సహకారం కీలకమని పేర్కొన్నారు. రైతు దేశానికి వెన్నెముక అని, రైతులకు అండగా నిలిచి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని సీఎం కోరారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, శిక్షణ పొందిన 3,456 మంది సర్వేయర్లకు లైసెన్సులు అందజేస్తున్నామని, వారు చిత్తశుద్ధితో, అవకతవకలు లేకుండా విధులు నిర్వహించి రెవెన్యూ శాఖకు మంచి పేరు తెచ్చేలా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, పరిశ్రమల సంస్థల చైర్మన్ నిర్మల దేవి, శాసనసభ్యులు అరికెపూడి గాంధీ, మందుల సామెల్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ సీ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భీమిడి జైపాల్ రెడ్డి



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ 60వ జన్మదినాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ,తదితర నాయకులు బొడుప్పల్‌లోని వారి నివాసానికి వెళ్లి బొడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తో కలిసి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ని శాలువాలతో ఘనంగా సత్కరించి అనంతరం కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అయన్నగారి లక్ష్మారెడ్డి ,రామిడి శశిధర్ రెడ్డి ,జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి వజ్జల శేశాంత్ ,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేష్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ ,ఎలకుర్తి భాను చందర్ ,కత్తి భరత్, తదితర నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించి అనంతరం కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవి
### బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి



**రాజేంద్రనగర్,అక్టోబర్ 19 (జనంసాక్షి):** దీపావళి పండుగను పురస్కరించుకుని మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో ఆది వారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమని వెంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన, తన సతీమణి సుజాతతో కలిసి కాలనీలో పారిశుద్ధ్య సేవలు అందించే కార్మికులు, అపార్ట్మెంట్ల వాచ్‌మెన్‌ల కు ఆర్థిక సహాయం గా నూతన వస్త్రాలు అందజేశారు. కార్మికుల శ్రమకు గౌరవం ఇవ్వడం, వారికి భరోసా కల్పించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి మణికొండ బీఆర్ఎస్ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ ముఖ్య అతిథిగా హాజరై కార్మికుల సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సదరు ఉత్సవాన్ని విజయవంతం చేయండి
### శేఖర్ యాదవ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరి గుట్ట చివరి బస్ స్టాప్ లో నవంబర్ రెండవ తేదీన జరగనున్న సదరు ఉత్సవాన్ని విజయవంతం చేయాలని యాదవ సంఘం నాయకులు, కుత్బుల్లాపూర్ బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి శేఖర్ యాదవ్ కోరారు. ఆది వారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మల్లన్న దేవాలయం ప్రాంగణంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సదరు ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ గా అంజలి యాదవ్, అధ్యక్షులుగా జగదీష్ యాదవ్, ప్రధాన కార్య దర్శిగా సాహు యాదవును ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు శేఖర్ యాదవ్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ రెండవ తేదీన జగద్గిరిగుట్ట చివరి బస్ స్టాప్ లో సదరు ఉత్సవాల నిర్వహించినట్లు పేర్కొ న్నారు. ఈ ఉత్సవానికి యాదవ సోదరులతో పాటు కుల ,మత, రాజకీ యాలకు అతీతంగా అందరినీ ఆహ్వానించాలని సూచించారు. కుల మతా లకు అతీతంగా వేడుకలను నిర్వహించి భావితరాలకు ఆదర్శంగా నిలవా లని అన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ యాదవ్, రాజు యాదవ్, నాగ రాజ్, శ్రీకాంత్, ఆంజనేయులు, నరసింహ, శేఖర్, పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ కోసం పోరాటం కొనసాగుతుంది : బింగి యుగేందర్ గౌడ్



**ఘట్కేసర్, అక్టోబర్, 19 (జనంసాక్షి):** ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యం లో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజలు తీసుకెళ్లడానికి 236 వ వారం నిత్య పూల మాల కార్యక్రమం ఆదివారం మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి 236వ వారం నిత్య జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బింగి యుగేందర్ గౌడ్ (వర్కింగ్ ప్రెసిడెంట్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. బింగి యుగేందర్ గౌడ్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 340 ప్రకారం, రాష్ట్రపతి వెనుకబడిన వర్గాల సామాజిక, విద్యా, ఆర్థిక పరిస్థితులను పరిశీలించేందుకు కమిషన్‌ను ఏర్పాటు చేసి, వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు అవసరమైన చర్యలను సిఫార్సు చేయాలి. ఈ ఆర్టికల్ ద్వారా అంబేద్కర్ వెనుకబడిన వర్గాలకు సామాజిక న్యాయం, సమానత్వం,, ఆర్థిక స్వావలంబన కల్పించాలనే దృష్టి పెట్టారు. అయితే ఆయన ఇచ్చిన ఈ హక్కులు, ఆలోచనలు ఇప్పటికీ పూర్తిగా అమలు కాలేదు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు ఇంకా తగిన ప్రాతినిధ్యం, అభివృద్ధి పొందలేకపోవడం అంబేద్కర్ కలల భారతదేశం ఇంకా నెరవేరలేదని స్పష్టంగా చూపిస్తోంది. అందుకే పోరాడితేనే మన హక్కులు మనకి వస్తాయ్, అందుకే బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పరు మేకలని బలిస్తరు, సింహాలనీ కాదు అని, అందుకే బీసీ అంధరు సింహాలాల గర్జించాలు అని పిలుపునిచ్చారు. డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రచనలు ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా మారాయి. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్లడానికి నేను కూడా నాకు తోచిన సహాయ సహకారాలు చేస్తానని తెలియజేస్తున్నాను. మన ఘట్కేసర్లోని యువత ఇలాంటి కార్యక్రమం లో చేపట్టటం చాల సంతోషకరమని చెప్పారు. మహనీయుల జీవిత చరిత్రలను యువకులు అందరు తెలుసుకొని వాలా ఆశయ సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో అందరిని భాగస్వామ్యులను చేస్తున్న ప్రబుద్ధ భారత్ ప్రతినిధులుని అభినందించారు, ఇలా ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల నిర్వహించిన కుల గణన ప్రకారం బీసీ జనాభా సుమారు 56%గా నిర్ధారించబడింది. అయినప్పటికీ, ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలు మరియు ఉన్నత విద్యా సంస్థల్లో బీసీ వర్గాల ప్రాతినిధ్యం 10% కంటే తక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో బీసీ రిజర్వేషన్‌ను 25% నుండి 42%కి పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నా, ఇంద్రసాహ్నీ తీర్పు (1992) ప్రకారం సుప్రీంకోర్టు నిర్ణయించిన 50% పరిమితి అడ్డంకిగా మారింది. ఇటీవల తెలంగాణ హైకోర్టు– సుప్రీంకోర్టు కూడా స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ శాతం పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసి, "కాన్స్టిట్యూషనల్ క్యాప్" ఉల్లంఘన జరుగుతోందని వ్యాఖ్యానించాయి. అయినప్పటికీ, తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక సామాజిక పరిస్థితులు, విద్యా వెనుక బాటు, మరియు చారిత్రక అసమానతల కారణంగా అసాధారణ పరిస్థితుల కింద రిజర్వేషన్ పెంపు న్యాయపరంగా సమర్థించబడే అవకాశం ఉంది. తమిళనాడు రాష్ట్రం కూడా ఇలాంటి పరిస్థితుల్లోనే 1993లో రిజర్వేషన్లను 69% కు పెంచి, 76వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆ చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చింది, దాంతో అది రాజ్యాంగ రక్షణ పొందింది. ప్రస్తుతం తమిళనాడులో బీసీ మరియు ఎంబీసీ వర్గాలకు కలిపి 50% రిజర్వేషన్, ఎస్సీలకు 18%, ఎస్టీలకు 1%, మొత్తంగా 69% రిజర్వేషన్ అమల్లో ఉంది. ఇదే విధంగా తెలంగాణలో బీసీ రిజర్వేషన్‌ను 42%, ఎస్సీ రిజర్వేషన్‌ను 15%, ఎస్టీ రిజర్వేషన్‌ను 10% గా పెంచితే, మొత్తం 67% రిజర్వేషన్ అమల్లోకి వస్తుంది. ఇది సామాజిక న్యాయం పరంగా సమానతను కల్పించే చర్య అవుతుంది. ఈ చట్టం రూపొందించాక, అది తమిళనాడు ఉదాహరణలానే 9వ షెడ్యూల్‌లో చేర్చబడాలి, దీని ద్వారా రాజ్యాంగ రక్షణ పొందుతుంది. తెలంగాణ రాష్ట్రం కూడా ఒకప్పుడు ఆంధ్రప్రదేశ్ నుండి విడిపోయినప్పుడు మొదట రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి, తర్వాత కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టి, ప్రజా ఒత్తిడి మరియు ఉద్యమాల దృష్ట్యా రాష్ట్రం ఏర్పడినట్లు, ఇప్పుడు కూడా అదే విధంగా బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లును పార్లమెంటులో ఆమోదింపజేయడానికి భారీ ప్రజా ఉద్యమం, సామాజిక మద్దతు అవసరం. ఇలాంటి బలమైన ఉద్యమం ఏర్పడితేనే కేంద్ర ప్రభుత్వం బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి, బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించడం సాధ్యమవుతుందని అరుణ్ కుమార్ తెలియజేసారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఎం.అరుణ్ కుమార్. ఈ కార్యక్రమం లో మేకల దాస్, (అధ్యక్షుడు, అంబేద్కర్ యువజన సంఘం), ఎం బాల్‌రాజ్, ఎండీ యూసుఫ్, తోక బాలయ్య, కె సత్యం, కడప రవి, జి అంజయ్య, బి సురేష్ గౌడ్, ఇ జగదీష్, కృష్ణం రాజు, టి శ్రీరామ్, సి.నిఖిల్, ఇ విష్ణువు, లలిత తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**తలకొండపల్లి అక్టోబర్ 19 (జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన దరువుల అంజయ్య(48) అనే వ్యక్తి ఆదివారం ఉదయం మృతి చెందాడు.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం..గత కొన్ని రోజుల క్రితం కొబ్బరి చెట్టు పైనుంచి కిందపడి నడుముకు కాలు ప్యాక్చర్ కావడం జరిగింది.ఇటీవల అతను శరీరానికి ఇన్ఫెక్షన్ కు గురై అకస్మాత్తుగా ఆదివారం ఉదయం ఇంటిలో మృతి చెందాడు.ఇట్టి విషయం స్థానిక నాయ కులు శంకర్ ద్వారా తెలుసుకుని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ,3 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.మృతునికి భార్య దరువుల లక్ష్మమ్మ, కుమారుడు రాజు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు దరువుల శంకర్,మాజీ ఉపసర్పంచ్ శానమోని నరేష్ రాజ్,ఈశ్వర్ గౌడ్, మహేష్ ,సంపత్, విజయ్, రాములు, పెంటయ్య,లక్ష్మయ్య,తదితరులున్నారు.

## బిసి సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కు శుభాకాంక్షలు తెల్పిన డాక్టర్ రమేష్ గౌడ్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ను శనివారం జరిగిన తెలంగాణ బంధు సక్సెస్ అయినందుకు జాతీయ అధ్యక్షున్ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ ఉద్యమము 42 శాతం జీవో వచ్చే వరకు పోరాటం ఆగదని జాతీయ అధ్యక్షుడు తెలియజేసినట్లు బీసీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింత రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీఆంజనేయ స్వామి
### ధ్వజస్తంభ పున:ప్రతిష్టాపన కార్యక్రమం



**బొంరాస్ పేట,అక్టోబర్ 19 (జనంసాక్షి):** మండల పరిధిలోని దుప్చర్ల గ్రామ ంలో ఈనెల 17 నుండి 19 వరకు మూడు రోజుల పాటు కన్నుల పండుగగా శ్రీ ఆంజనేయస్వామి ధ్వజస్తంభ పున:ప్రతి ష్టాపన, నాభిశిలా(బొడ్రాయి) నవ గ్రహ శిఖర ప్రతిష్టాపన మహోత్సవం కొనసాగింది. ఆదివారం చివరి రోజు శ్రీజంగం చంద్రకాంత్ శాస్త్రి ఆధ్వర్యంలో బొడ్రాయి, నాభి శిలా,ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రత్యేక పూజలతో ఘనంగా జరిగింది. బంధుమిత్రులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడంతో సందడి వాతావరణం నెలకొంది.

## పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త వీరన్నకు మాతృవియోగం



**తాండూరు అక్టోబర్ 19(జనంసాక్షి):** తాండూరు కిరణా అసోసియేషన్ సహయ కార్యదర్శి పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త పోల వీరన్న మాతృమూర్తి గత ఐదు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతూ (విజయమ్మ) ఆదివారం స్వర్గస్తులైయ్యారు.దీంతో కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగారు. దీంతో పలువురు వ్యాపారవేత్తలు మృతురాలు విజయమ్మ నివాసానికి చేరుకొని భౌతిక దేహాని కి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అదేవి ధంగా పట్టణ వ్యాపారవేత్తలు కిరణా అసోసియేషన్ సభ్యులు మృతు రాలి కుటుంబ సభ్యులకు ప్రగడస్థానుభూతి తెలిపారు. అదేవిధంగా కుటుంబ సభ్యు లకు మనోధైర్యాన్ని కల్పించారు.మృతురాలు విజయమ్మకు ఇద్దరు కోడుకులు శ్రీనివాస్, విరన్న కుతురు లలిత ఉన్నారు.

# చేవెళ్ళలో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

- భారతదేశ అభివృద్ధి ఆర్ఎస్ఎస్ లక్ష్యం డా. డా.అన్నదాన సుబ్రహ్మణ్యం



**చేవెళ్ళ, అక్టోబర్ 19 (జనంసాక్షి):** వ్యక్తి నిర్మాణం, సమాజ మార్పే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) లక్ష్యం అని డా.అన్నదాన సుబ్రహ్మణ్యం అన్నారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఆదివారం చేవెళ్లలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదసంచలన్ కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్ల గ్రామ రచ్చబండ హనుమాన్ దేవాలయం దగ్గర ప్రారంభమై పురవీధులు గుండా జాతీయ రహదారిపై సాగి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గ్రౌండ్ వద్దకు చేరుకుంది. అనంతరం మైదానంలో నిర్వహించిన సార్వజనికోత్సవం సభలో ప్రధానవక్తగా తెలంగాణ ప్రాంత కార్యకారిణి సదస్యులు డా.అన్నదానం సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...దేశ అభవృద్ధి నిర్మాణం, వ్యక్తి నిర్మాణం సమాజ మార్పు చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం అని తెలిపారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తరిత శాఖలతో విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పని చేస్తుందని తెలిపారు. హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘం పెంపొందిస్తామని పేర్కొన్నారు. హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయం పరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజుల్లో ఇంటింటికి జాగరణ చేపట్టబోతుందని తెలిపారు. దేశ అభివృద్ధి కొరకు పంచ పరివర్తన విషయాలైన సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన్, పర్యావరణం, స్వదేశీ - స్వాభిమానం, పౌర విధుల ఆధారంగా స్వయంసేవకులు సంఘ కార్యాన్ని ముందుకు తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. దేశం కోసం, ధర్మం కోసం కంకణ బద్దులై పని చేస్తూ భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టేలా ప్రతీ ఒక్కరూ తమ వంతు కృషి చేయాలనే భావన అందరిలో కలిగించాలని, కలసి పని చేసి ఉదారతను చాటుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, చేవెళ్ల ఆర్ఎస్ఎస్ ఖండా సంఘచాలక్ బిల్లపాటి కృష్ణారెడ్డి, చిరుమని మైపాల్ రెడ్డి, సంబ మల్లేష్, కిచ్చన్నగారి వెంకట్ రెడ్డి, మద్దెల సురేందర్, వడ్డే సాయిరాం, డా.మల్గారి వైభవరెడ్డి, అత్తెల్లి అనంతరెడ్డి, దేవర పాండురంగారెడ్డి, అత్తెల్లి మధుసూధన్ రెడ్డి, పాల్గొన్నారు.

## వజ్రేష్ యాదవ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పావని జంగయ్య యాదవ్, వేముల మహేష్ గౌడ్



**ఘట్కేసర్, అక్టోబర్, 19 (జనంసాక్షి):** మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన ఘట్కేసర్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, బి- బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, మున్సిపల్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ కడపొల్ల మల్లేష్, మాజీ బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు అంజి రెడ్డి, డీసీసీ కార్యదర్శి ఉల్లి ఆంజనేయులు, ఉపాధ్యక్షులు వెంకటేష్ ముదిరాజ్, బొక్క సుధాకర్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు ఫరూఖ్, ఎస్ టి సెల్ సురేష్ నాయక్, మాజీ వార్డు సభ్యులు వెంకట నారాయణ, మాజీ ఆలయ కమిటీ డైరెక్టర్ మెరుగు నరేష్ గౌడ్, మైనార్టీ నాయకులు అష్రఫ్, యూత్ అధ్యక్షుడు బొక్క సంజీవ్ రెడ్డి, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేకల సునీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు యాదవ్, రామకృష్ణ యాదవ్, మల్లేష్ యాదవ్, తోక మల్లేష్,నర్సింహా రెడ్డి, బాబు, దామోదర్ రెడ్డి, మణికంఠ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్వ మతాల కు నిలయం జగద్గిరిగుట్ట డివిజన్

- కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19 (జనంసాక్షి) :** జగద్గిరిగుట్ట డివిజన్ సర్వ మతాలకు నిలియంగా నిలుస్తుందని డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఆదివారం గ్యార్మి ఉత్సవాలను పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ మార్క్ లో గల దర్గాను సందర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. మతసామరస్యానికి ప్రతీకగా జగద్గిరిగుట్ట డివిజన్ నిలుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్, పాషా, మహమ్మద్, అజాం, మౌలానా, సులేమాన్, ఖదీర్, నర్సింగ్, సందీప్ పాల్గొన్నారు.

## జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**యాచారం, అక్టోబర్ 19 (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో జ్యోతి ఎడ్యుకేటెడ్ యూత్ సభ్యుల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నూకం కృష్ణ, ఉపాధ్యక్షుడిగా కొండాపురం శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా కొండాపురం కృష్ణ, ఆర్థిక కార్యదర్శిగా కొండాపురం శ్రీనివాస్, క్రీడల కార్యదర్శులుగా కొండాపురం రమేష్, పగీల్ల వెంకటేష్, సంయుక్త కార్యదర్శి గా సామ మధుకర్,సాంస్కృతిక కార్యదర్శులు గా సామ పవన్, కేశమోని ధనుష్. ఆడిటర్స్ గా గుణమోని రాఘవేందర్, నెర్రె మల్లేష్. ప్రచార కార్యదర్శి గా గుణమోని శివ కుమార్ సలహాదారులు గా బ్రహ్మ చారీ, పాండరి యాదయ్య ప్రవీణ్ కుమార్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## అనుమతులు లేకుండా టపాసులు అమ్మితే కఠిన చర్యలు

నవాబుపేట్ ఎస్సై పుండ్లిక్



**నవాబుపేట్ అక్టోబర్ 19 (జనంసాక్షి):** అనుమతులు లేకుండా టపాసులు అమ్మితే న చర్యలు ఉంటాయని నవాబుపేట్ ఎస్సై పుండ్లిక్ అన్నారు. ఆదివారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ. దీపావళి పండుగ సందర్భంగా గ్రామంలో బానిసంచాలు అమ్మకాలు జరుపుతున్నారని ప్రభుత్వం నుంచి లైసెన్స్ కొండ కొండ బానిసంచాలు అమ్మకాలు జరిపితే ఎక్స్ప్యూషన్ యాక్ట్ ఇన్ ద కేసులు నమోదు చేస్తామని ఆయన అన్నారు. అదేవిధంగా మండల కేంద్రంలో లైసెన్స్ పొంది బాణాసంచా దుకాణాలు ఏర్పాటు చేసిన వారు తమ దుకాణం దగ్గర తప్పకుండా ఫైర్ స్టెప్సి దుకాణాలు అమలు జరపాలని తెలియజేశారు. భాను సంచాలు దుకాణాలు దారులు అందుబాటులో డ్రమ్ములు నీళ్లు బడ్జెట్లో ఇసుకఉంచాలని ఎస్సై సూచించారు. టెంపరరీ లైసెన్స్ పొందిన దుకాణదారులు తమ కాలం పరిమితి అయిన తర్వాత బాణాసంచెలు అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై పుండ్లిక్ తెలిపారు.

## దుష్ట శిక్షణ, శిష్ఠ రక్షణకు ప్రతీక దీపావళి

- జగత్తిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి
- ప్రతి ఇంటా ఆనంద దివ్వెలు వెలగాలి
- ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ అక్టోబర్ 19 (జనంసాక్షి):** దీపావళి పండుగ దుష్ట శిక్షణకు, శిష్ఠ రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.నరకాసురుని ఆగడాలను భరించలేక దేవతలు శ్రీకృష్ణ సత్యభామలను ఆశ్రయించగా, సత్యభామ సమేతంగా శ్రీకృష్ణుల వారు ఆశ్వయుజ చతుర్థి నాడు యుద్ధంలో నరకాసురుని వధిం చి లోకానికి వెలుగులు నింపారన్నారు. నరకాసురుని అంతమొందించిన చతుర్ధశిని నరకచతుర్దశి గా సంతోషంగా ప్రజలు జరుపుకుంటారన్నారు.జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయానికి ప్రతిరూపం దీపావళి అని అన్నారు. జగత్తును జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళిగా దీపావళి నిలుస్తోందన్నారు. ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఇది అని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని, అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞాన దీప్తులు వెలగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఉప్పల్ ప్రజలందరికీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృద యపూర్వకంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలేపల్లి గ్రామ అఖిల భారత యాదవ మహాసభ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- గౌరవ అధ్యక్షుడిగా గోపాల్ యాదవ్
- అధ్యక్షుడిగా వెంకటయ్య యాదవ్ ఎన్నిక



**బొంరాస్ పేట,అక్టోబర్ 19 (జనంసాక్షి):** యాదవులంతా ఐక్యంగా ఉంటూ రాజకీయంగా,అన్ని రంగాల్లో రాణించాలని అఖిల భారత యాదవ మహాసభ సంఘం వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు పుర్ర రాఘవేందర్ యాదవ్,మండలాధ్యక్షుడు నర్సిములు యాదవ్ అన్నారు.ఆదివారం దుద్యాల మండలంలోని పోలేపల్లి గ్రామ అఖిల భారత యాదవ మహాసభ సంఘం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షుడిగా బి.గోపాల్ యాదవ్,అధ్యక్షుడిగా ఎం.వెంకటయ్యయాదవ్,ప్రధాన కార్యదర్శిగా జి.దీపక్ యాదవ్, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్ యాదవ్, చేన్నయ్యయాదవ్, వెంకటయ్య యాదవ్,మొగులయ్యయాదవ్,కోశాధికారిగా సి.అంజిలయ్య యాదవ్ ,కార్యదర్శులుగా మల్లప్ప,మల్లేష్, అంజిలయ్య, ఆనంద్, వెంకట్ రాములు,సలదారులుగా కృష్ణయ్య, మున్నేయ్య,ఎల్లప్ప,ఎల్లప్ప యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యాదవ సంఘం బలోపేతానికి అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న

కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్, అక్టోబర్ 19 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ లోని సుభద్ర నగర్ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ ఫోరం హాల్ వద్ద సుభద్ర నగర్ సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ ఫోరం, సుభద్ర నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యం లో సిరి పల్లబ్ హాస్పిటల్స్ వారు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీవాసుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందించవలసిన విషయమని, సీనియర్ సిటిజన్స్, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కలిసికట్టుగా ఉంటూ ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడాన్ని వారు అభినందించారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన సిరి వల్లబ్ హాస్పిటల్స్ వారికి కార్పొరేటర్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సిరి వల్లబ్ హాస్పటల్ సిబ్బంది డాక్టర్ రాఘవ, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ అపూర్వ, డాక్టర్ భాగ్యానంద్, కేంద్ర సెన్సార్ బోర్డు సభ్యులు డాక్టర్ అప్పారావు, బిజెపి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పరంద మహేష్, బిజెపి సీనియర్ నాయకులు సంఘీ అశోక్, ఆకుల అరుణ్, ఎర్ర ప్రేమ్, బీజేవైఎం అధ్యక్షులు అఖిల్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

